


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం 20
డిసెంబర్ 2022




న్యూఢిల్లీ: ఆర్థికంగా దివాళా తీస్తూ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో జారుకుంటోన్న పాకిస్థాన్‌లో ప్రధానమంత్రులు, మంత్రులు తమ దేశ అణ్వాయుధ సామర్థ్యం గురించి చేసే వ్యాఖ్యలు కలకలం రేపుతుంటాయి. ప్రధానమైన సమస్యలనుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అడపాదడపా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తుంటారని పరిశీలకులు చెబుతున్నారు.పాకిస్థాన్ ఒక అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశమనే విషయాన్ని భారత్ మరచిపోరాదని ఆ దేశ మంత్రి, అధికార పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకురాలు షాజియా తాజాగా హెచ్చరించారు. దీనిపై రగడ మొదలైంది. అకస్మాత్తుగా ఆమె అణ్వస్త్రాల గురించి ఎందుకు మాట్లాడారనేది అంతుచిక్కదు. అంతే కాదు తమ అణ్వస్త్ర హోదా మౌనంగా ఉండటానికి కాదని కూడా ఆమె బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. పాక్‌లో ప్రస్తుతం షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. అధికార పీఎంఎల్ఎన్‌కు బిలావల్ భుట్టో జర్దారీకి చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మద్దతుంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ మైనార్టీలో పడిపోవడంతో ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే రాజీనామా చేసి ప్రస్తుత సంకీర్ణ సర్కారుకు వ్యతిరేకంగా భీకరంగా పోరాడుతున్నారు. ఈ తరుణంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ పాక్ పరిస్థితి దారుణంగానే ఉంది. ప్రపంచ దేశాలు ఆర్థిక మాద్యం

వివరాలు 2 లో..

## నార్కోటిక్స్ రహిత రాష్ట్రంగా
# ఏపీ మారాలి
### - సీఎం జగన్



నార్కోటిక్స్ రహిత రాష్ట్రంగా ఏపీ మారాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎక్సైజ్ శాఖపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ%ెూ% ఎక్కడా మాదక ద్రవ్యాల వినియోగం ఉండొద్దన్నారు. ఎస్ఈబీ టోల్ ఫ్రీ గా నెంబర్ బాగా ప్రచారం చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, ఎస్ఈబీ సమన్వయంతో పనిచేయాలన్నారు. వారంలో ఒకరోజు తప్పనిసరిగా సమావేశం కావాలన్నారు. ఎక్కడా గంజాయి సాగు జరగకుండా చూడాలన్నారు. అక్రమ మద్యాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు.

## టీఆర్ఎస్ పేరు మార్పుపై
# హైకోర్టుకు రేవంత్ రెడ్డి..



**న్యూఢిల్లీ,** : తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన అనుమతిని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. సోమవారం విచారణ జరిపిన

వివరాలు 2 లో..

## తెలంగాణ కాంగ్రెస్ ఎపిసోడ్ పై
# బీజేపీ ఫోకస్..

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎపిసోడ్ పై బీజేపీ ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ అసంతృప్త నేతలపై బీజేపీ గురి పెట్టింది. కాంగ్రెస్ అసంతృప్త నేతలను బీజేపీ నేత బండి సంజయ్ కలిసే అవకాశముంది. బండి సంజయ్ ఎవరెవరిని కలుస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కరీంనగర్ నుంచి బండి సంజయ్ హుటాహుటిన హైదరాబాద్ బయల్దేరారు. ఈ రోజు రాత్రికి బండి సంజయ్ ఢిల్లీకి బయల్దేరనున్నారు. ఢిల్లీ వెళ్లేలోపు కాంగ్రెస్ అసంతృప్త నేతలతో బండి సంజయ్ భేటీ అయ్యే అవకాశముంది.వివరాలు 2 లో..



## తెలంగాణ ఇంటర్
## పరీక్షల షెడ్యూల్ ..




తెలంగాణ రాష్ట్ర ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించింది. వచ్చే ఏడాది (2023) మార్చి 15వ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్స్‌ను జరుపనున్నట్లు వివరించింది. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామ్‌ను 2023 మార్చి 4న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను మార్చి 6న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది.

# ఢిల్లీలో ఓబీసీ నేతల సమావేశం..
## పార్టీలకతీతంగా ఎంపీలు హాజరు కావాలి : వీహెచ్



వివరాలు 2 లో..

# మెస్సి వర్సెస్ ఎంబాపే..
## మళ్లీ ఇలాంటి ఫైనల్ చూడలేం !

ఫైనల్ అంటే ఫైనలే. వార్ మధ్యలో ముగిసేది కాదు. చివరి వరకు చమటలు చిందించాల్సిందే. గెలుపు కోసం కసి తీరా పోరాడాల్సిందే. ఆదివారం రాత్రి ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్.. ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోనున్నది. బహుశా ఇలాంటి ఫైనల్ మ్యాచ్ గతంలో ఎప్పుడూ జరగలేదనుకుంటా. ఇక భవిష్యత్తులోనూ ఇలాంటి ఉత్కంఠభరిత ఫైనల్ ఉండదేమో అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సాకర్ అభిమానులకు ఆ ఫైనల్ కన్నులపండుగే మిగిల్చింది. కిక్కిరిసిన స్టేడియంలో

ఎంటర్‌టైన్మెంట్ ఉండదేమో. మళ్లీ ఇలాంటి మజా దొరుకుడు కష్టమే.ఆట 80వ నిమిషం వరకు అర్జెంటీనాదే పైచేయి. మెస్సి బృందం ఫస్ట్ హాఫ్‌లో ఆకట్టుకున్నది. రెండు గోల్స్‌తో ఆధిపత్యాన్ని చాటింది. కానీ సెకండ్ హాఫ్‌లో మ్యాచ్ సడెన్‌గా యూటర్న్ తీసుకున్నది. రెండు నిమిషాల్లో సీన్ మొత్తాన్నే మార్చేసింది

వివరాలు 2 లో..



# రాష్ట్రపతిని కలిసిన గూగుల్ సీఈఓ..
## డిజిటల్ లిటరసీకి కృషి చేయాలని కోరిన ముర్ము

రాష్ట్రపతిని కలిసిన గూగుల్ సీఈఓ.. డిజిటల్ లిటరసీకి కృషి చేయాలని కోరిన ముర్ము : భారత పర్యటనలో ఉన్న గూగల్, ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ ఈ రోజ రాష్ట్రపతి ద్రౌపది ము ర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రపతి భవన్‌లో ముర్ముతో గూగుల్ ఫర్ ఇండియా 2022 ఈవెంట్ గురించి ఆయన కాసేపు మా ట్లాడారు. అంతేకాదు ఆమెకు గూగుల్ ఈవెంట్ ప్రతిని అందజేశారు. ముర్ముతో పిచాయ్ దిగిన ఫొటోలను రాష్ట్రపతి భవన్ వివరాలు 2 లో..



# త్వరలో గర్భిణులకు కేసీఆర్ పోషకాహార కిట్లు : మంత్రి హరీష్‌రావు

గర్భిణిల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం త్వరలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందించనున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, తద్వారా ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించుకోవచ్చునన్నారు. సిద్ధిపేట జిల్లా ములుగు గ్రామంలో హంస హోమియోపతి మెడికల్ కళాశాల 75 పడకల సంయుక్త బోధన దవాఖానను ప్రారంభించారు.

వివరాలు 2 లో..



# అణ్వస్త్రాలపై పాక్ నేతల ప్రేలాపనలు.. అసలు కారణం ఇదేనా?



**న్యూఢిల్లీ:** ఆర్థికంగా దివాళా తీస్తూ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో జారుకుంటోన్న పాకిస్థాన్‌లో ప్రధానమంత్రులు, మంత్రులు తమ దేశ అణ్వాయుధ సామర్థ్యం గురించి చేసే వ్యాఖ్యలు కలకలం రేపుతుంటాయి. ప్రధానమైన సమస్యలనుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అడపాదడపా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తుంటారని పరిశీలకులు చెబుతున్నారు. పాకిస్థాన్ ఒక అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశమనే విషయాన్ని భారత్ మరచిపోరాదని ఆ దేశ మంత్రి, అధికార పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకురాలు షాజియా తాజాగా హెచ్చరించారు. దీనిపై రగడ మొదలైంది. అకస్మాత్తుగా ఆమె అణ్వస్త్రాల గురించి ఎందుకు మాట్లాడారనేది అంతుచిక్కదు. అంతే కాదు తమ అణ్వస్త్ర హోదా మౌనంగా ఉండటానికి కాదని కూడా ఆమె బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. పాక్‌లో ప్రస్తుతం షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. అధికార పీఎంఎల్ఎన్‌కు బిలావల్ భుట్టో జర్దారీకి చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మద్దతుంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ మైనార్టీలో పడిపోవడంతో ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే రాజీనామా చేసి ప్రస్తుత సంకీర్ణ సర్కారుకు వ్యతిరేకంగా భీకరంగా పోరాడుతున్నారు. ఈ తరుణంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ పాక్ పరిస్థితి దారుణంగానే ఉంది. ప్రపంచ దేశాలు ఆర్థిక మాద్యం రాబోతోందని హడలిపోతుండగా పాకిస్థాన్‌లో దారుణమైన పరిస్థితులున్నాయి. ఆర్థికంగా పీకల్లోతు కష్టాల్లో మునిగిన పాకిస్థాన్‌లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ధరల ప్రభావంతో సామాన్యుడు అల్లాడిపోతున్నాడు. కూరగాయలు, పాలు, పెట్రోల్ ధరలు భరించలేనంతగా ఉన్నాయి. అదే సమయంలో భారత్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ మెరుగవుతోంది. కోవిడ్ సమయంలోనూ భారత్ సమర్థంగా డీల్ చేసింది. ప్రస్తుతం తయారీ రంగంతో పాటు ఇతర రంగాల్లోనూ పుంజుకుంటోంది. ప్రపంచ దేశాల్లో భారత్ తన ప్రతిష్టను పెంచుకుంటోంది. జీ20 సహా అనేక కీలక కూటముల నేతృత్వ బాధ్యతలు కూడా భారత్‌కు వచ్చాయి. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ భారత్ ముందుంది. ప్రపంచమంతా భారత్‌ను ఆశాజనకంగా చూస్తోంది. దేశీయంగా కూడా భారత్ దూకుడు ప్రదర్శిస్తోంది. జమ్మూకశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని రద్దు చేసి పరిస్థితులు చక్కదిద్దుకుంటోంది. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపింది. అక్రమ చొరబాట్లను అరికట్టింది. అంతర్జాతీయంగా భారత్ మెరుగైన స్థానాల్లోకి చేరుకుంటుండగా పాకిస్థాన్ అన్ని రంగాల్లోనూ నేలచూపులే చూస్తోంది. ఉగ్రవాదానికి ఊతమీయడంతో పాటు ఉగ్రవాద సంస్థలకు నిధులివ్వడం, ఉగ్రవాద నేతలకు ఆశ్రయమిచ్చి రక్షణ కల్పించడం ద్వారా పాకిస్థాన్ అంతర్జాతీయంగా పరువుపోగొట్టుకుంది. పాకిస్థాన్ ప్రపంచంలో అత్యంత ప్రమాదకర దేశమని, అలాంటి బాధ్యత లేని దేశం వద్ద అణ్వాయుధాలు కూడా ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇటీవలే కాలిఫోర్నియాలో వ్యాఖ్యానించారు. దీంతో పాక్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ అంతర్జాతీయంగా భారత్‌కు పేరు ప్రతిష్టలు పెరిగిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. అకస్మాత్తుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అనుచిత వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ ఊచకోతకు కారకుడంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. దీనిపై భారత్ ధీటుగా జవాబియ్యడంతో ఆయన పార్టీకే చెందిన షాజియా తమ దేశం ఒక అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశమనే విషయాన్ని భారత్ మరచిపోరాదని హెచ్చరిస్తున్నారు. తమది అత్యంత బాధ్యతాయుతమైన అణ్వస్త్ర దేశమని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. తమకు అత్యంత సురక్షితమైన న్యూక్లియర్ కమాండ్ ఉందని మాజీ ప్రధాని ఇమ్రాన్ చెప్పారు. 2019 పుల్వామా దాడి తర్వాత ఉద్రిక్తతలు తీవ్రమైనప్పుడు కూడా భారత్‌తో యుద్ధానికి సిద్ధమని నాటి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వ్యాఖ్యానించారు. పుల్వామా, బాలాకోట్ కంటే పీఓకేలో భారత్ పెద్ద చర్యలు చేపట్టేందుకు భారత్ ప్రణాళికలు వేసుకుంటోందని నాడు ఇమ్రాన్ వణికిపోయారు. అల్లాకు తప్ప మరెవరికీ తలవంచబోమంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.

అణ్వాయుధాల పరంగా చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా 13,080 అణ్వాయుధాలుండగా
భారత్ వద్ద 156 అణ్వాయుధాలు
పాకిస్థాన్ వద్ద 165 అణ్వాయుధాలు
చైనా వద్ద 350 అణ్వాయుధాలున్నాయి.

పాకిస్థాన్‌లో అణ్వాయుధాల నియంత్రణ మిలిటరీ చేతిలో ఉండటం ఎప్పటికైనా భారత్‌కు ప్రమాదమేనని నిపుణులు సూచిస్తున్నారు. అయితే భారత్ జోలికొస్తే ప్రపంచపటంలో తమ దేశమనేదే ఉండదని పాక్ నేతలకు, సైన్యానికి స్పష్టంగా తెలుసని పరిశీలకులు చెబుతున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ నేతలు చేసే ప్రకటనలను పెద్ద సీరియస్‌గా పట్టించుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు సలహా ఇస్తున్నారు. మొదటగా అణ్వాయుధాలను ఉపయోగించబోం అనే పాలసీని సమీక్షిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన హెచ్చరిక కూడా పాక్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పీఓకే భారత్‌దే అంటూ రాజ్‌నాథ్ చేస్తున్న ప్రకటనలు కూడా వారికి సవాల్‌గా మారుతున్నాయి. సర్జికల్ దాడులతో ఉలిక్కిపడేలా చేసిన మోదీ పీఓకే కోసం మాస్టర్ ప్లాన్ వేస్తున్నారని పాక్ నేతలు, సైన్యాధికారులు అనుమానిస్తున్నారు.

# మెస్సి వర్సెస్ ఎంబాపే.. మళ్లీ ఇలాంటి ఫైనల్ చూడలేం !



ఫైనల్ అంటే ఫైనలే. వార్ మధ్యలో ముగిసేది కాదు. చివరి వరకు చమటలు చిందించాల్సిందే. గెలుపు కోసం కసి తీరా పోరాడాల్సిందే. ఆదివారం రాత్రి ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్.. ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోనున్నది. బహుశా ఇలాంటి ఫైనల్ మ్యాచ్ గతంలో ఎప్పుడూ జరగలేదనుకుంటా. ఇక భవిష్యత్తులోనూ ఇలాంటి ఉత్కంఠభరిత ఫైనల్ ఉండదేమో అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సాకర్ అభిమానులకు ఆ ఫైనల్ కన్నులపండుగే మిగిల్చింది. కిక్కిరిసిన స్టేడియంలో ఇంత ఎంటర్‌టైన్మెంట్ ఉండదేమో. మళ్లీ ఇలాంటి మజా దొరుకుడు కష్టమే. ఆట 80వ నిమిషం వరకు అర్జెంటీనాదే పైచేయి. మెస్సి బృందం ఫస్ట్ హాఫ్‌లో ఆకట్టుకున్నది. రెండు గోల్స్‌తో ఆధిపత్యాన్ని చాటింది. కానీ సెకండ్ హాఫ్‌లో మ్యాచ్ సడెన్‌గా యూటర్న్ తీసుకున్నది. రెండు నిమిషాల్లో సీన్ మొత్తాన్నే మార్చేసింది ఫ్రాన్స్. ఎంబాపే వరుసగా రెండు గోల్స్ చేసి ఫ్రాన్స్ అభిమానులకు ఆక్సిజన్ అందించాడు. ఇక లుసైల్ స్టేడియం హోరెత్తింది. అప్పటి వరకు మౌనంగా ఉన్న ఫ్రాన్స్ మద్దతుదారులు.. అరుపులు, కేకలతో చిందేశారు. అధ్యక్షుడు మాక్రన్ కూడా కూర్చులోంచి లేచి మరీ ఆ థ్రిల్‌ను ఆస్వాదించారు. నిజానికి తొలి అర్ధభాగంలో ఫ్రాన్స్ ఎందుకు వెనుకబడిందో అర్థంకాలేదు. డిఫెండింగ్, అటాకింగ్ ప్లేయర్లు ఉన్న ఫ్రాన్స్ జీవం లేనట్లుగా ఆడింది. మెస్సి ఇచ్చిన ఫస్ట్ స్ట్రోక్‌తో ఫ్రాన్స్ కుదేలైంది. విశ్లేషకులు అర్జెంటీనా ఈజీగా గెలిచేస్తుందని డిసైడ్ అయ్యారు. కానీ ఎంబాపే తన గోల్స్‌తో మ్యాచ్‌ను ఎక్స్‌ట్రా టైమ్‌లోకి లాక్కెళ్లాడు. 35 ఏళ్ల మెస్సి.. 23 ఏళ్ల ఎంబాపేల మీదే ఫైనల్ మ్యాచ్ మొత్తం సాగింది. ఆ ఇద్దరి ట్యాలెంట్ ఫుట్‌బాల్ అభిమానుల్ని ఆకట్టుకున్నది. ఎక్స్‌ట్రా టైమ్ ఫస్ట్ హాఫ్‌లో మెస్సి గోల్ చేసి.. మ్యాచ్‌ను అర్జెంటీనా వైపు తిప్పేసుకున్నాడు. ఇక ఎక్స్‌ట్రా టైమ్ సెకండ్ హాఫ్‌లో ఎంబాపే గోల్ మళ్లీ మ్యాచ్‌లో ఉత్కంఠ రేపింది. ఆ గోల్‌తో నరాలు తెగే టెన్షన్ పుట్టించాడు ఎంబాపే. 3-3 గోల్స్ తో రెండు జట్లు చివరకు షూటౌట్‌కు వెళ్లాయి. ఈ ఫైనల్లో మరో హీరో గోల్ కీపర్ మార్టినేజ్. అర్జెంటీనా విజయంలో మార్టినేజ్ కీలక పాత్ర పోషించాడు. ఫ్రాన్స్ కొట్టిన రెండవ గోల్‌ను సేవ్ చేశాడతను. ఆ తర్వాత తన మైండ్‌గేమ్‌తో మరో ఫ్రాన్స్ ప్లేయర్‌ను బోల్తా కొట్టించాడు. చాలా చాకచక్యంగా గోల్ కీపింగ్ చేశాడు మార్టినేజ్. నిజానికి ఎక్స్‌ట్రా టైమ్ సెకండ్ హాఫ్‌లో ఓ దశలో అద్భుతమైన రీతిలో గోల్‌ను సేవ్ చేశాడతను. ప్రతి దశలోనూ క్లైమాక్స్ ట్విస్ట్‌లా మారిన ఫైనల్లో చివరకు 4-2 గోల్స్ తేడాతో అర్జెంటీనా గెలిచింది. కానీ సాకర్ ప్రియుల్ని ఉక్కిరిబిక్కిరి చేసిన ఘనత మాత్రం ఇద్దరు స్టార్లకు దక్కుతుంది. మెస్సి, ఎంబాపేలు సూపర్ హీరో పాత్రలు పోషించారు. ఫుట్‌బాల్ మాజీ దిగ్గజాలు కూడా ఫైనల్‌ను తెగ ఆస్వాదించారు. ఇలాంటి ఫైనల్ మళ్లీ చూడలేమన్నారు. అర్జెంటీనా జట్టు నుంచి రిటైర్ కావడం లేదని మ్యాచ్ ముగిశాక మెస్సి తెలిపాడు. గోల్డెన్ బాల్(బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్) అవార్డు మెస్సి గెలుచుకున్నాడు. ఇక అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడికి ఇచ్చే గోల్డెన్ బూట్ అవార్డును ఎంబాపే కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో ఎంబాపే 8 గోల్స్ చేశాడు. అర్జెంటీనాకు చెందిన యువ ఆటగాడు ఎంజో ఫెర్నాండేజ్ ఫిఫా యంగ్ ప్లేయర్ అవార్డు గెలిచాడు.

## త్వరలో గర్భిణులకు కేసీఆర్ పోషకాహార కిట్లు : మంత్రి హరీష్‌రావు



గర్భిణిల ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం త్వరలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందించనున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, తద్వారా ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించుకోవచ్చునన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో హంస హోమియోపతి మెడికల్ కళాశాల 75 పడకల సంయుక్త బోధన దవాఖానను ప్రారంభించారు. అనంతరం ఆయన వైద్యులు, పురప్రముఖులను ఉద్దేశించిన ప్రసంగించారు. ములుగులో హంస హోమియో మెడికల్ కాలేజీలో 75 పడకల బోధన దవాఖానను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉన్నదని హరీష్‌రావు చెప్పారు. ఆయుష్‌కు మంచి భవిష్యత్ ఉన్నదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంప్రదాయ వైద్యానికి రోజు రోజుకు ప్రాధాన్యం పెరుగుతున్నదన్నారు. ఆయుర్వేదం, యోగ, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి.. దేనికవే ప్రత్యేకత కలిగి ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో అందరికీ వైద్యం అందించే క్రమంలో కేసీఆర్ ఆలోచనల మేరకు బస్తీ పల్లె దవాఖానాలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పల్లె దవాఖానల్లో ఆయుష్ డాక్టర్లను కూడా రిక్రూట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించాలని కేంద్ర ఆయుష్ సెక్రెటరీ రాజేష్‌కు కొటేషన్ కూడా పంపినామని చెప్పారు. నేచర్ క్యూర్ దవాఖాన కోసం రూ.6 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సిద్ధిపేటలో మాదిరిగానే వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లిలో కూడా 50 పడకలతో కూడిన ఆయుష్ దవాఖానలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో 834 ఆయుష్ డిస్పెన్సరీలు, 5 కాలేజీలు, 4 రీసెర్చ్ హాస్పిటల్స్ ఉన్నాయని, వీటిలో అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కరోనా వైరస్‌కు చికిత్స మాదిరిగా అనవసరపు సీ సెక్షన్లు పెరిగాయని, తల్లీబిడ్డ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైతేనే తప్ప సీ సెక్షన్ చేయవద్దని డాక్టర్లకు అవగాహన కల్పిస్తున్నామని హరీష్‌రావు చెప్పారు.

## అపరిచితులకు ముద్దులు.. చైనా డేటింగ్‌లో కొత్త ట్రెండ్



అపరిచితులకు ముద్దులు.. చైనా డేటింగ్‌లో కొత్త ట్రెండ్

బీజింగ్: చైనాలో ఇప్పుడు డేటింగ్ అంశంలో కొత్త ట్రెండ్ నడుస్తోంది. అపరిచితులు కిస్సింగ్ ఇచ్చుకుంటున్నారు. దీన్నే మౌత్ బడ్డీస్ అంటున్నారు. స్థానిక మాండరిన్ భాషలో దీన్ని జుయి యూ అని పిలుస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా కలుసుకుంటున్న జనం.. కిస్సింగ్ సెషన్స్‌లో పాల్గొంటున్నారు. మరోవైపు కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కొత్త ట్రెండ్‌పై కొందరు ఆందోళనలు చెందుతున్నారు.

మౌత్ బడ్డీ అంటే కేవలం ముద్దులు ఇవ్వడం మాత్రమే అని, దీంట్లో ఎటువంటి రిలేషన్‌షిప్ కానీ, శృంగారం కానీ ఉండదని స్థానిక మీడియా కథనాలు చెబుతున్నాయి. కిస్సింగ్ సెషన్స్ ముగిసిన తర్వాత చాలా వరకు జంటలు మళ్లీ భౌతికంగా కలుసుకోవడం లేదని అంటున్నారు. కొందరు కిస్సులు ఇచ్చుకుంటారని, కానీ వాళ్లు లవర్స్ కారు అని, కిస్సింగ్ కామన్ అని, దీంట్లో పెద్ద సమస్య ఏదీలేదని ఓ యూనివర్సిటీ విద్యార్థి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్ని ఎంజాయ్ చేయడం ముఖ్యమని, పార్ట్నర్‌కు కిస్ ఇవ్వడం అంటే, ప్రేమించే వ్యక్తికి కిస్ ఇవ్వడంలా అనిపిస్తుందని ఆ వ్యక్తి తెలిపారు. ముద్దులు ఇచ్చుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ఫ్రీ అవుతామని, శృంగారంతో పోలిస్తే దీని వల్ల ఎటువంటి సమస్యలు ఉండవన్నారు.

## టీఆర్ఎస్ పేరు మార్పుపై
# హైకోర్టుకు రేవంత్ రెడ్డి..





ధర్మాసనం కేసును తోసిపుచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాల్సిందిగా పిటిషనర్‌కు సూచించింది. అయితే తన అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర ఎన్నికల సంఘం టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మారుస్తూ నోటిఫికేషన్ ఇచ్చిందని, ఇది చట్ట విరుద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేయడంతో పాటు ట్విట్టర్‌లోనూ పోస్టు చేశారు. గతంలో 'బంగారు కూలీ' పేరుతో టీఆర్ఎస్ పార్టీ సేకరించిన విరాళాలు, నిధుల సేకరణపై తాను కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. ఈ అంశంపై విచారణ జరపాల్సిందిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ)కి ఈసీ లేఖ రాసిందని గుర్తుచేశారు. ఈ అంశంపై ఆదాయపు పన్ను శాఖ విచారణ పెండింగులో ఉండగానే టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చేందుకు ఆ పార్టీ దరఖాస్తు చేసుకుందని, ఈ క్రమంలో అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 6లోగా తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో తాను టీఆర్ఎస్‌పై గతంలో ఇచ్చిన ఫిర్యాదును గుర్తుచేస్తూ అభ్యంతరం వ్యక్తం చేశానని, అయినప్పటికీ ఈసీ పట్టించుకోకుండా పేరు మార్పునకు అనుమతి ఇచ్చిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. దీన్ని బట్టి కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా ఉందా లేక కేంద్రం గుప్పిట్లో ఉందా అంటూ ఆయన పోస్టులో పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఓబీసీ నేతల సమావేశం..



**న్యూఢిల్లీ,** దేశంలో వెనుకబడిన వర్గాల జనాభా పెరిగిన స్థాయిలో వారికి న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో నేడు (మంగళవారం) జరిగే ఓబీసీ నేతల సమావేశానికి పార్టీలకతీతంగా ఎంపీలందరినీ ఆహ్వానించామని వీహెచ్ తెలిపారు. ఈ సమావేశం గురించి సోనియా గాంధీకి వివరించామని తెలిపారు. దేశంలో బీసీల జనాభా 50 నుంచి 52 శాతానికి పెరిగిందన్న ఆయన, వారికి తగిన స్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. కులాల వారీగా జన గణన చేపట్టాలని తాను చాలా సార్లు డిమాండ్ చేశానని, కులగణన చేపడతామని 2008లో హోంమంత్రిగా ఉన్న రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చినా ఇంతవరకూ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. డబ్బు ఖర్చవుతుందని కుల గణన ఆపడం న్యాయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని, కేంద్రప్రభుత్వంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఓబీసీ ఎంపీల కమిటీ కన్వీనర్‌గా 11 ఏళ్లు పని చేసిన తనకు వెనుకబడిన వర్గాల సమస్యలు తెలుసునని వీహెచ్ చెప్పారు.

# రాష్ట్రపతిని కలిసిన గూగుల్ సీఈఓ.

**డిజిటల్ లిటరసీకి కృషి చేయాలని కోరిన ముర్ము**



: భారత పర్యటనలో ఉన్న గూగల్, ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ ఈ రోజ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రపతి భవన్‌లో ముర్ముతో గూగుల్ ఫర్ ఇండియా 2022 ఈవెంట్ గురించి ఆయన కాసేపు మాట్లాడారు. అంతేకాదు ఆమెకు గూగుల్ ఈవెంట్ ప్రతిని అందజేశారు. ముర్ముతో పిచాయ్ దిగిన ఫొటోలను రాష్ట్రపతి భవన్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. భారతదేశ తెలివితేటలు, నైపుణ్యానికి సందర్ పిచాయ్ నిదర్శనమని రాష్ట్రపతి అన్నారు. అంతేకాదు భారతదేశంలో అంతర్జీయ డిజిటల్ అక్షరాస్యత కోసం కృషి చేయాలని ఆమె సుందర్‌ను కోరారు. ఈ రోజు గూగుల్ ఫర్ ఇండియా 2022 కార్యక్రమాన్ని గూగల్ నిర్వహిస్తోంది. ఈ ఈవెంట్‌ను భారతదేశంలో జరపడం ఇది ఎనిమిదో సారి. గూగుల్ ఇండియా హెడ్ సంజయ్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతదేశాన్ని డిజటలైజేషన్ చేసేందుకు గూగుల్ 2020లో మొదలుపెట్టిన ఫండ్ గురించి ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన పలు సేవలు, యాప్స్‌ను గూగుల్ వెల్లడించింది. గూగుల్ ఫర్ ఇండియా 20200 ఈవెంట్‌ను యూట్యూబ్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద సెర్చ్ ఇంజిన్ గూగుల్‌కు సీఈఓగా ఉన్న సుందర్ పిచాయ్ తమిళనాడులోని మధురైలో పుట్టారు. ఆయన అసలు పేరు పిచాయ్ సుందరరాజన్. ఆయన 2015లో గూగుల్ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు గూగుల్ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ ఆయనను గూగుల్‌లో ప్రొడక్ట్ మేనేజర్‌గా పనిచేశారు.

## మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,



### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 11

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య శనివారం రోజు అనారోగ్యంతో మృతి చెందరు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి భౌతిక కాయాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరార్శించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనిత విజయ్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,రైతు విభాగం మండల అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విటాయిపల్లి రమేష్, డి ఆర్ ఎస్ పార్టీ మీడియా నాయకులు వడ్డెమోని శివకుమార్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, బి.ఆర్.ఎస్ యూత్ వింగ్ నాయకులు కొమ్ము ప్రసాద్, జి ఎస్ ఆర్ యువ సైనికుడు సుమన్ నాయక్

,బాలకృష్ణ, విజయ్ రాథోడ్, కేఎన్ఆర్ యువసేన నాయకులు మెకానిక్ బాబా. తదితరులు పాల్గొన్నారు

## జడ్పీ మినరల్ ఫండ్ నుండి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన



### జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్:

జడ్పీ కార్యాలయంలో మినరల్ ఫండ్ నుండి బొమ్మలరామారం మండలమునకు అంబులెన్స్ సౌకర్యం కల్పించి నూతన అంబులెన్సును ప్రారంభించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి బొమ్మలరామారాం ఎంపీపీ చీమ్ముల సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ సోలిపేట సర్పంచ్ నవీన్ బొమ్మలరామారాం ఉపసర్పంచ్ భరత్ , కట్ట శ్రీకాంత్ , శ్రీ మల్లేష్ డాక్టర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## రాయపోల్ లో ఘనంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్, డిసెంబర్ 19:

ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం లోని శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామీ దేవాలయంలో ఆర్ కె ప్రవీణ్ (కన్నెస్వామీ) ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మి నరసింహ్మ స్వామీ సన్నిధానం స్వాముల ఇరుముడి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో మనుషుల్లో భక్తి భావం వెల్లివిరియాలని, ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు దండెం రామ్ రెడ్డిని శాలవారతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి గురు స్వామీ, రాజు గౌడ్ గురుస్వామి, వెంకట్ రెడ్డి గురుస్వామి, మహేందర్ గౌడ్ స్వామీ, మధుసూదన్ రెడ్డి స్వామీ, లక్ష్మి నరసింహ్మ స్వామీ సన్నిధాన స్వాములు మరియు మల్లారెడ్డి, ఖాసిమ్, ఐలయ్య, అక్షయ్, శ్రీకాంత్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట కార్పొరేషన్ నుంచి పలు పార్టీల నాయకులు బిజెపిలో చేరిక

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ నుంచి కార్పొరేటర్లు రమాదేవి శ్రీనివాస్ అనిత ప్రభాకర్ నడికుడి యాదగిరి ఆధ్వర్యంలో పలువురు ఇతర పార్టీల నాయకులు బీజేపీలో చేరారు బడంగ్ పేట సీనియర్ నాయకులు బొక్క వెంకట్ రెడ్డి లక్ష్మణ్ సుశీల్ సాయి, చరణ్ నరేష్ తదితరులు కాషాయం కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి స్వీకృత్ రెడ్డి లింగారెడ్డి సహా బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురు నానక్ విద్యా సంస్థలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ వేడుకలకు హాజరైన ప్రముఖులు

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 19:





గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్, గురు నానక్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, గురు నానక్ యూనివర్సిటీ సంయుక్తంగా ప్రతి ఏటా నిర్వహించే క్రిస్మస్ వేడుకలను విద్యార్థులు అధ్యాపకుల ఆనందోత్సాహాల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థలలోని విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఈ సెమి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.

అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ, భగవంతుడు ఒక్కడే అని అన్ని మతాలవారు సోదర భావంతో నివసిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధికి తద్వారా దేశాభ్యున్నతికి తోడ్పడాలని ఈ వేడుకలలో పాల్గొన్న గురు నానక్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ అన్నారు. అనంతరం

గురు నానక్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ఏసుప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం అని విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం,కరుణపూర్వక బంధాలను మేలుకొలుపుతూ యేసు బోధలను ఆచరించే సందర్భమని, గమనానికి యేసుక్రీస్తు జీవితం మనందరికీ ప్రేరణ ఇస్తుందని, ప్రజలలో శాంతి సామరస్యం విరాజిల్లాలని అన్నారు. గురు నానక్ విద్యా సంస్థలు అన్ని ప్రాంతాలు, మతాల వారి మనోభావాలను గౌరవిస్తూ లౌకిక తత్వ భావనకు తోడ్పడుతోందని అన్నారు. ఈ వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

గురు నానక్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి శ్రీనివాసులు, జి ఎన్ ఐ టి సి డైరెక్టర్ డాక్టర్ కె వెంకట రావు, జి ఎన్ ఐ టి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, జి ఎన్ ఐ టి సి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి. పార్థసారధి, స్కూల్ అఫ్ ఫార్మసీ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ షేక్ హరూన్ రషీద్ తదితరులు క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ఈ వేడుకలలో పాల్గొన్నారు.

ప్రత్యేక క్రిస్మస్ కారల్స్, స్కిట్స్ తో తెలుగు రాష్ట్రాలు మరియు ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులు అలరించగా క్రిస్మస్ ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సెమి క్రిస్మస్ వేడుకలకు కన్వీనర్లుగా జి ఎన్ ఐ టి నుండి డాక్టర్ విజయ్ కుమార్, జి ఎన్ ఐ టి సి నుండి ప్రొఫెసర్ దేవశేఖర్, గురు నానక్ యూనివర్సిటీ నుండి డాక్టర్ మోజెస్ వ్యవహరించారు.

# మంత్రి మల్లారెడ్డి పై ఎమ్మెల్యేల గరం గరం

**మైనంపల్లి ఇంట్లో మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేల సమావేశం**

**మంత్రి మల్లారెడ్డి పై రోజురోజుకు పెరుగుతున్న అసమ్మతి**

**మంత్రి మల్లారెడ్డి తీరు మార్చుకో ఎమ్మెల్యేల హెచ్చరిక**

**నామినేటెడ్ పదవులన్నీ మేడ్చల్ నియోజకవర్గాని కే**

మేడ్చల్ జిల్లా కార్యాలయం,వార్త మిర్రర్

డిసెంబర్19:కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సొంత జిల్లా అయిన మేడ్చల్- మల్కాజిగిరిలో స్థానిక ఎమ్మెల్యేలంతా గరం గరం గా ఉన్నారు.ఎమ్మెల్యే మైనంపల్లి మనవడి బారసాల పేరుతో మంత్రి మల్లారెడ్డి తీరుపై విసుగు చెందిన జిల్లా ఎమ్మెల్యేలంతా సోమవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో మైనంపల్లి తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద,వీరుతోపాటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు సమావేశమయ్యారు.మంత్రి మల్లారెడ్డి పై ఎమ్మెల్యేలు అసాంతం హాట్ హాట్ గా చర్చించుకున్నారు.రెండు రోజుల క్రితం మేడ్చల్లో జరిగిన ఒక కార్యక్రమంలో మైనంపల్లి వర్సెస్ మంత్రి మల్లారెడ్డి తీవ్ర స్వరంతో సంభాషించుకున్నారు. ఎమ్మెల్యేల పనులు చేయవద్దని కలెక్టర్కు చెప్పడం సరైన పద్ధతి కాదంటూ ఎమ్మెల్యే మైనంపల్లి మంత్రిని నిలదీశారు.ఆ సంఘటన నేడు మైనంపల్లి నివాసంలో చర్చకు దారితీసింది.జిల్లాలోని ఆయా ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో మంత్రి మల్లారెడ్డి తల దూరుస్తూ అభివృద్ధి కంటకుడుగా తయారయ్యాడని పలువురు ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి పనితీరు జిల్లాలో ఏ మాత్రం బాగోలేదని అన్ని విషయాల్లోనూ తగదునమ్మా అని తల దురుస్తూ తాను అభాసులపాలై,పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని,జిల్లా కలెక్టర్ కార్యాలయము, అధికారులు తన సొంత ఆస్తి,సొంత మనుసులుగా భావిస్తూ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అభివృద్ధి విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినా మంత్రి మల్లారెడ్డి సరేనంటేనే పనులు జరుగుతున్నాయని,లేదంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని వారు మంత్రి మల్లారెడ్డి తీరుపట్ల అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు.జిల్లా అధికారుల వద్ద ఎమ్మెల్యేలకు సరైన గౌరవం,విలువ లేదని అందుకు ప్రధాన కారణం మంత్రి మల్లారెడ్డి వ్యవహార శైలినని వారంతా మండిపడ్డారు.పార్టీ కోసం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతూ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, అధికారులకు,ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు వారధిగా చేస్తుంటే మేడ్చల్ జిల్లాలో మాత్రం మంత్రి మల్లారెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని,ప్రజా ప్రతినిధులను రోడ్డుకిడుస్తున్నారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.మంత్రిని ఇలాగే గాలికి వదిలేస్తే రానున్న రోజుల్లో పార్టీతో పాటు తమ ఉనికికే ప్రమాదం లేక పోలేదని,మంత్రి మల్లారెడ్డి వ్యవహార శైలిని పార్టీ అధినేత కెసిఆర్,కేటీఆర్ ల దృష్టిలో తీసుకెళ్లి పరిస్థితి చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఎమ్మెల్యేలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

దొంగే... దొంగా... దొంగ...అన్న చందంగా మంత్రి మల్లారెడ్డి తయారయ్యాడని,జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తన అనుచరగణం తో అస్తవ్యస్తంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేలంతా విమర్శించారు. మంత్రి మల్లారెడ్డి తీరుపై కెసిఆర్,కేటీఆర్ ల దృష్టికి జిల్లా ఎమ్మెల్యేలంతా తీసుకెళ్లి చెక్ పెట్టాలని నిర్ణయించుకున్నారు

## చల్లాకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



వార్తా మిర్రర్ పెబ్బేరు.....

బీఆర్ఎస్ పార్టీలో చేరిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి శనివారం మొదటిసారిగా నియోజవర్గానికి వెళుతున్న సందర్భంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. అందరిని మాజీ ఎమ్మెల్యే చల్లా ఆప్యాయంగా పలకరించారు. తదనంతరం బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు 44వ నంబర్ హైవేపై చల్లా వెంకట్రామిరెడ్డి కి పార్టీ శ్రేణులు అడుగడుగునా స్వాగతం పలికారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి వారి 7వ మహాపడి పూజా లో ..ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్



మహేశ్వరం నియోజకవర్గం అల్మాసగూడ బృందావన కాలనీ లొ రజినీకాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి 7వ మహాపడి పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు . ఈ మహా పడిపూజా కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొవడం జరిగింది . ఈ పూజా కార్యక్రమంలో సురేష్ స్వామి నవీన్ స్వామి శ్వేతా రెడ్డి సంధ్య చైతన్య ,సరితా భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో గురుస్వామి ఉస్కెమూరి బాలకృష్ణ స్వామి మరియు టెక్నో స్కూల్ విద్యాసంస్థల అధినేత ఉస్కెమూరి నిరంజన్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం 18 వా మెట్టు మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లితెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి .పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షను అయ్యప్ప స్వామి కరుణించి వారందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడ ప్రస్తుత మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు .సూరెడ్డి కృష్ణారెడ్డి ,రిప్రెసెంటేటివ్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్ కౌన్సిలర్స్ .కెంచే లక్ష్మీనారాయణ .పల్లపు శంకర్ శంశుద్దీన్ మున్సిపాలిటీ అధ్యక్షులు. . ఇక్బాల్ బిన్ ఖలీఫా వర్కింగ్ ప్రెసిడెంట్ .యంజాల జనార్ధన్ , మాజీ ఎంపీటీసీ డి. శ్రీనివాస్ గౌడ్, 16 వార్డ్ అధ్యక్షులు. శ్రీ పోలేమోని నాగేష్ ముదిరాజ్ యువ నాయకులు అర్జున్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నం రాజేష్,20 వ వార్డ్ అధ్యక్షులు. . నవాబ్పేట ఆంజనేయులు సోషల్ మీడియా వాసు బాబు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**మిర్యాలగూడ వార్త మిర్రర్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు జయరాజుల ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డిఓ చెన్నయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాకు సిపిఎం, సిపిఐ, ఏఐఎఫ్బి, ఎంఐఎం పార్టీలు, బీసీ విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్, గౌరవ అధ్యక్షులు ఖాజా హామీదోద్దిన్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. వెంకన్న, మనోజ్ మహేష్ లు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. ఆ తీర్పుకు అనుగుణంగా గ్రామీణ విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే జర్నలిస్టులకు పంపిణీ చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆపదలో కష్టాల్లో ఉన్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనుకోని సంఘటన జరిగిన తర్వాత



జర్నలిస్టుల కుటుంబాలకు ఆది సాయం అందజేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై జరిగే దాడులు అరికట్టాలని, ప్రజా ప్రతినిధులు అధికారుల బెదిరింపులు మానుకోవాలని కోరారు. వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై దౌర్జన్యం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

జర్నలిస్టులు చేపట్టిన ధర్నాకు పలు పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఆందోళనకు సంఘీభావం తెలిపి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు చేసే ఆందోళనకు తమ పార్టీలు, సంఘాలు పూర్తిగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్బి జిల్లా నాయకులు పరిగి రాము, ఎంఐఎం జిల్లా నాయకులు ఫారుక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల్ లింగం గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, మహేష్ గౌడ్, పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బరితెగిస్తున్న భూ కబ్జాదారులు

## రాజిరెడ్డి పేరుతో నకిలీ దస్తావేజులు సృష్టించి మూడు ఎకరాల 9 గుంటల భూమి కబ్జాకు తెరతీశారు

**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 19 :**

ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు పురుషోత్తం రెడ్డి తన అమ్మమ్మ కౌసల్యా దేవి కొడుకు (మామ) బట్ట రాజేందర్ రెడ్డి వద్ద 2006వ సంవత్సరంలో 5 ఎకరాల 9 గుంటల భూమి మాల్ నుండి మర్రిగూడ వెళ్లే దారిలో కొనుగోలు చేయగా రేకుల షెడ్డు బౌండరీ నిర్మించి ఇవ్వడం జరిగింది. మా పూర్వీకుల ఆస్తి ఇప్పుడు రాజిరెడ్డి అనే పేరుతో భూమికి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మూడు ఎకరాల 9 గుంటల భూమి కబ్జా చేసే ప్రయత్నాలలో స్థానిక రాజకీయ నేతలు వెనుక ఉండి, మనోహర్ రెడ్డి, జంగారెడ్డి, కొండల్ రెడ్డిలను ముందు ఉంచి భూ కబ్జా బాగోతాన్ని నడిపిస్తున్నారని బొడ్డు పురుషోత్తం రెడ్డి ఆరోపిస్తున్నారు. లేని రాజిరెడ్డి పేరుతో సృష్టించిన ఫేక్ భూపత్రాలపై సమగ్ర విచారణ జరిపించి, నకిలీ పత్రాలతో సీలింగ్, ప్రైవేటు భూముల కబ్జాకు యత్నిస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని పురుషోత్తం రెడ్డి తన వ్యవసాయ పొలంలో పత్రికా సమావేశం లో కోరారు. ఈ భూమిని రాజిరెడ్డి దగ్గర కొన్నట్టు రెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి ఇబ్రహీంపట్నం కు చెందిన పొల్ జంగారెడ్డి, తక్కల్లపల్లి గ్రామానికి చెందిన మారేడుపల్లి కొండల్ రెడ్డి అనే వ్యక్తులకు విక్రయించాడని బొడ్డు పురుషోత్తం రెడ్డి తెలిపారు. అయితే సర్వే నెంబరు 565 లోని మొత్తం భూమి 1975 నుంచి మొదలుకొని 1995 వరకు సీలింగ్ లో ఉందని అన్నారు . సీలింగ్ లో ఉన్న భూమిని రెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి లేని బట్ట రాజిరెడ్డి వద్ద ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. అయితే సీలింగులో ఉన్న భూములన్నీ బట్ట రాజేందర్ రెడ్డి పేరిట ఉండగా, రెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి మాత్రం తాను బట్ట రాజిరెడ్డి వద్ద కొనుగోలు చేసినట్లు ఫోర్జరీ పత్రాలను సృష్టించారని తెలిపారు. అసలు ఈ బట్ట రాజిరెడ్డి ఎవరో, ఆయనకు తన మేనమామ అయిన రాజేందర్ రెడ్డి కి ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలన్నారు. ఆ పత్రాలపై ఉన్న సంతకాలు కూడా తమ మేనమామ అయిన బట్ట రాజేందర్ రెడ్డివి కావని తెలియజేశారు. ఫోర్జరీ పత్రాలను సృష్టించి తమ భూమిని కాజేయాలని చూస్తున్న రెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి, పొల్ జంగారెడ్డి, మారేడుపల్లి కొండల్ రెడ్డిలు ఒక ముఠాగా ఏర్పడి నన్ను చంపేసామని




బెదిరిస్తున్నారని, మొత్తం ఐదు ఎకరాల తొమ్మిది గంటలు వదిలి వెళ్లాలని మా నాన్నను వాచ్ మెన్ ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేశారని తెలిపారు. జంగారెడ్డి, కొండల్ రెడ్డిలపై నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేశారని, రెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి పై కేసు నమోదు చేయకుండా పోలీసులు కూడా కాల వ్యాపన చేశారని తెలిపారు. తమ భూమిని కబ్జా చేయడానికి ఈ ముగ్గురు బృందం ముఠా స్థానిక రాజకీయ నేతలను కూడా కలుపుకొని కుట్ర చేస్తున్నారని బొడ్డు పురుషోత్తం రెడ్డి తెలిపారు. దయచేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి రెవెన్యూ అధికారులకు నా మనవి ఏమనగా నా యొక్క భూమి దస్తావేజులు పరిశీలించి మాకు తగిన న్యాయం చేస్తారని బొడ్డు పురుషోత్తం రెడ్డి పత్రికా సమావేశంలో తెలిపారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన మాజీ బి సి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 19**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ 4వ జంగిరెడ్డిపల్లి లో కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో.. టియూఎఫ్ఐడిసి మరియు 15వ ఫైనాన్స్ నిధుల నుంచి ఆయా వార్డులలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం చేయడం జరిగింది ఈ కార్యమనికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకులు, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య , కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్,విజయ్ కృష్ణ,చెన్నకేశవులు,గోరటి నర్సింహ,శ్రీకాంత్ సింగ్,దుడ్డు యాదయ్య,పాపయ్య,పాండయ్య,మల్లేష్,జంగయ్య,రమేష్,బజారు,శ్రీరాము,సంజీవ,ఎల్లయ్య,( శీను,భాస్కర్,అంజి. యాదవ్,చంద్రమౌళి,నర్సింహా,శశి. మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా కాటమయ్య బోనాలు



**తుర్కయాంజల్,వార్త మిర్రర్(డిసెంబర్19):**

తుర్కయాంజల్ మున్సిపాలిటీ మన్నె గూడ ఎన్. ఎస్.ఆర్ నగర్ లో

గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కాటమయ్య స్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, హారతీ, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రధాన వీధులగుండా మహిళలు బోనాలను ఊరేగించి, ఆలయంలో నైవేద్యాన్ని సమర్పించారు. అధ్యక్షులు జంగయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి మట్ట రమేష్ గౌడ్ మాట్లాడుతూ పురాతన కాలం నాటి నుండి కౌడిన్య మహారుషి నుండి గౌడకులం ఏర్పడిందన్నారు. శివలింగాన్ని కాటమయ్యగా ఆరాధిస్తామని వారు తెలిపారు. ఉపాధ్యక్షులు కె. రాజు గౌడ్, గ్రామ పెద్దలు వట్నాల ధనంజయ గౌడ్, అల్లాదాస్ యాదగిరి గౌడ్, ఎడ్ల నారాయణ గౌడ్, గునిగంటి జంగయ్య గౌడ్,సత్తయ్య గౌడ్,భుజంగం గౌడ్, గౌడ సంఘ నాయకులు తదితరు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 19**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని శివాలయనగర్ కాలనీకి చెందిన పసునూరి వెంకటాచారి అనారోగ్యంతో బాధపడుతూ 5రోజుల క్రితం చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తక్షణ సాయంగా 5000 రూపాయలు ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతుని భార్య అలివేలమ్మ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణ, చేంద్రశేఖర్. గన్నోజు సత్యం ,మన్న గిరి, అప్కారి వెంకటేష్,ఎంగలి యాదగిరి,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో సత్ఫలితాలు

**బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్**

**యాదాద్రి వార్త మిర్రర్**



తెలంగాణ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు సత్ఫలితాలు ఇచ్చాయి. అన్నారు ర్యాకల శ్రీనివాస్ భూగర్భజలాలు పైకి ఉబికి వస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా భూగర్భ జలమట్టం పెరిగిపోయింది. రాష్ట్రంలో గత ఐదేండ్లుగా నీటి వెలికితీతలో భారీ తగ్గుదల నమోదైంది. అన్నారు

రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ విజయవంతం కావడంతో సాగు, తాగునీటి అవసరాలకు ఉపరితల నీటి సరఫరా గణనీయంగా పెరిగింది. చెరువుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకం కూడా రాష్ట్రంలో భూగర్భజల స్థాయిలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని అధికారులు తెలిపారు.

## టి ఆర్ ఎస్వీ విద్యార్థి మండల అధ్యక్షుని సన్మానించి రాష్ట నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 19**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో అమనగల్ టిఆర్ఎస్వి మండల నూతన అధ్యక్షులు గా నియమితులైన నేనావత్ కళ్యాణ్ నాయక్ ను సన్మానించిన బి ఆర్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా మండల టిఆర్ఎస్వి అధ్యక్షులు గా నియమితులైన నేనావత్ కళ్యాణ్ నాయక్ ను బి ఆర్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి. కళ్యాణ్ ను పూలమాల శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల కోసం వారి సమస్యలను పరిష్కరించేలా తోడ్పడలని నిరంతరం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి, తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,కైలాబ్. ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఆమనగల్లు బి ఆర్ ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వద్దేమోని శివకుమార్, భన్నే శేఖర్. టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్,శ్రీ ఆదివాసి తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేత



**మిర్యాలగూడ వార్త మిర్రర్**

మిర్యాలగూడ పట్టణంలోని బకాల్వాడ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ అవర్స్ లలో2 నెలల పాటు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ అద్వర్యంలో ఉదయం వేళ సాయంత్రం వేళల్లో స్నాక్స్ పంపిణి కార్యక్రమాన్ని సోమవారం ఫౌండేషన్ చైర్మన్ సిద్దార్థ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ ను అందజేసారు...కార్యక్రమంలో ఇంఛార్జి ప్రదానోపాధ్యాయులు నారాయణ్ రెడ్డి, లీగల్ లిటరసీ క్లబ్ ఇంఛార్జి కస్తూరి ప్రభాకర్, రాష్ట్ర వికలాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి కోలా సైదులు, టెన్త్ క్లాసెస్ ప్రోగ్రాం ఇంచార్జెస్ వి.రాజు, వెంకటరెడ్డి, పద్మావతి, వెంకటేశ్వర్లు, సైదులు, ఏడుకొండలు, జాన్సీ, సరోజ, అప్పమాంబ, పుష్పలత, ఉమాశంకర్, ఎం.డి షోయబ్, నల్లగంతుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హై కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు జగన్ నీ సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు మహేష్

**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 19**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గ మహేష్ అధ్వర్యంలో

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన మాడుగుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రజారోగ్య బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూ: జగన్ ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి అబ్దుల్ హాఫీజ్, ఒగ్గు శీను, అయోధ్య , వస్పుల జంగయ్య, గడ్డం శ్రీను పులికంటి మైసయ్య రమేష్ కృష్ణ తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజుకు దళిత బంధు కారును ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 19**

కల్వకుర్తి మండలం జిల్లేల గ్రామ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు కి దళిత బంధు కింద మంజూరైన నూతన కారును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య ఎంపిటిసి శేఖర్ రెడ్డి. వైస్ ఎం పి పి అనంత రెడ్డి. టిఆర్ఎస్ నాయకులు పాండు గౌడ్. వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## స్టేట్ లెవల్ సగర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడానికి సిద్ధం.

**రాష్ట్ర సగర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్**

**యాదాద్రి వార్త మిర్రర్**

తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలల ఉన్న సగరులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ముఖ్యంగా యువకులను సంఘటితం చేయడంలో బాగంగా తెలంగాణ సగర యువజన సంఘం ఆద్వర్యంలో ప్రభుత్వానికి కనవిప్పు కలిగేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో "సగర క్రికెట్ టోర్నమెంట్" నిర్వహించబోతున్నట్లు తెలుపతూ అన్ని రంగాల్లో వెనుకబాటుకు లోనవుతున్న సగర జాతి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని సగర యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్ గారు అన్నారు. సగర జాతిని గుర్తించని రాజకీయ పార్టీలకు రానున్న ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో రాజకీయంగా తమ కులానికి, బీసీలకు ప్రాధాన్యత కల్పించే రాజకీయ పార్టీలకే మా మద్దతు ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సరూర్నగర్ డివిజన్ లో నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన..అందెల




**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

సరూర్నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవత్సల అర్బన్ మండి %డ% ఫ్యామిలీ రెస్టారెంట్ ను మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగదారులకు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.కరోనా వైరస్ మహమ్మరి లాంటి వాటిని సమాజం నుంచి పారద్రోలాలంటే శు చి- శుభ్రత పాటించాలని శ్రీరాములు. కోరారు

యువత ఉద్యోగాల వైపు చూడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకుని ఆర్థికంగా నిలబడటం సంతోషం అన్నారు

ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ కన్వీనర్ ధీరజ్ రెడ్డి సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు మీర్పేట్ కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు జె. మధుసూదన్ రెడ్డి జంగయ్య సురేష్ కట్టెల శివ రాజేష్ రెడ్డి గోవర్ధన్ శ్రీను గౌడ్ అశోక్ గౌడ్ శ్రీనివాస్ రమేష్ గౌడ్ సుదర్శన్ రెడ్డి వెంకటరెడ్డి సతీష్ సహా బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## తీగల కృష్ణా రెడ్డి మనవడు ధోతి సెర్మని ఫంక్షన్ కి పలువురు బి ఆర్ ఎస్ నాయకులు



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ సభ్యులు తీగల కృష్ణా రెడ్డి మనవడు రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి కుమారుడు జూనియర్ తీగల కృష్ణారెడ్డి ధోతి సెర్మని ఫంక్షన్ జే పి ల్ కన్వర్షన్ మొయినాబాద్ లో జరిగినది ఈ ఫంక్షన్ కి విచ్చేసిన పలువురు రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా పరిషత్ చైర్మన్లు, మున్సిపల్ కార్పోరేషన్ మేయర్లు డిప్యూటీ మేయర్ కార్పొరేషన్ చైర్మన్లు మరియు ప్రజాప్రతినిధులు హాజరై ఆశీర్వదించడం జరిగినది.

## ఇంటి బిడ్డగా సాయం అందిస్తా.... నాగుర్ల



**పరకాల : వార్త మిర్రర్**

నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్ళ సుదర్శన్ పరమపదించిన సందర్భంగా దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అధైర్యపడవద్దని,మనో ధైర్యాన్ని నింపి,బాధిత కుటుంబానికి అండగా ఉంటానని,మీ ఇంటి బిడ్డగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసనిచ్చిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అలాగే బాధిత కుటుంబానికి ఓదార్చి, పరామర్శించి,ఆర్థిక సహాయాన్ని అందించారు. చైర్మన్ నాగుర్ల వెంట తెలంగాణ బీసీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు ముదిరాజ్ సంఘం సొసైటీ చైర్మన్ తాళ్ల శ్యామ్ రాజ్,వైస్ చైర్మన్ గోనెల రమేష్,ప్రధాన కార్యదర్శి తాళ్ల వంశీ, నాగుర్ల యువసేన నాయకుడు లోకటి నగేష్,లోకటి శ్రీను, వార్డ్ నెంబర్ తాళ్ల రవి,ముదిరాజ్ సంఘం డైరెక్టర్లు తాళ్ల శ్యామ్ రాజ్,తాళ్ల రవి,తాళ్ల రాకేష్, గోనెల మహేష్,తాళ్ల రంజిత్, ముదిరాజ్ సంఘం సభ్యులు ఉన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని 80 గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

**- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ ::::**

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని 80 గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరయ్యాయని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపగా 80 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయని వాటిలో చందంపేట మండలంలోని అచంపేటపట్టి, బొల్లారం పట్టి, బలిడ్డింగ్ తండా,గన్నేర్లపల్లి,గుంటిపల్లి,గువ్వలగుట్ట,హాంక్య తండా,కోరుట్ల,పాత కంబాలపల్లి,పాత తెల్దెవరపల్లి,యప్పలబై తండా,మోత్య తండా,చింతపల్లి మండలంలోని బొత్య తండా,బోటిమిది తండా,దేన్య తండా,గొల్లపల్లి, హోరజనపురం,జర్పుల తండా,కిష్టరయినపల్లి,పాలెం తండా,పశాంతపురి,సాయిరెడ్డి గూడెం,తిరుమలపురం,ఉప్పరపల్లి, దేవరకొండ మండలంలోని అమ్మాటివానిగూడెం,బాధ్య నాయక్ తండా,చింతబావి, దుబ్బ తండా,జర్పుల తండా,పాత్లవత్ తండా(%గా%),పాత్లవత్ తండా(%ు%),రత్య తండా,మర్రిచెట్టు తండా,డిండి మండలంలోని దేవత్ పల్లి తండా,పెద్ద తండా,బ్రహ్మణపల్లి, బురనుపూర్ తండా,డాక్య తండా,గద్రల్ తండా,జల్ తాండ,హజ్యా తాండ,కింది శేశాయికుంట,కొత్త తండా,నగారాడబ్బ తాండ,నిజాంనగర్,పాడమటి తండా, రతన్ తండా,శక్ర తండా,శాంతిగూడెం,ఎర్రగుంటపల్లి,కొండమల్లెపల్లి మండలం ఆంబోతు తండా,చింతచెట్టు తండా,దంజిలాల్ తండా,గౌరికుంట తండా,గుర్రపు తండా,కేస్య తండా,రమావత్ తండా,వాడిత్య తండా,నేరడుగొమ్ము మండలం బచ్చపూర్,కేతేపల్లి, దాసర్లపల్లి,ధర్మారెఖ్య తండా,మోసంగడ్డ తండా,పడమటి తండా,పందిరిగుండు తండా,వైజాక్ కాలనీ,పిఏపల్లి మండలంలోని అక్కంపల్లి, చింతల్ తండా,దుగ్యాల,గనిపల్లి,గట్టునేమిలిపూర్,కోదండపురం,మాదాపూర్, మునవత్ తండా,పిఏపల్లి,పెద్దగుమ్మడం,పుట్టంగండి,రోళ్లకల్లు, ఎర్రగుంట తండా, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్కి,మంత్రి కేటీఆర్ గారికి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి,జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు..

# మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**కల్యాణలక్ష్మి'తో పేదల ఇళ్లలో వెలుగులు...**

**122 మంది కి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా...**

**పరకాల : వార్త మిర్రర్**

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.

సోమవారం పరకాల నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూర్ మండలాలకు చెందిన 122 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ రూ. 1,22,14,152/- చెక్కులను పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ.ఉమ్మడి పాలనలో పేదలు తమ బిడ్డల పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ఉద్యమ సమయంలోనే దీనిపై సుదీర్ఘ ఆలోచనలు చేసిన కేసీఆర్.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెరాస ప్రభుత్వ ఏర్పాటుతో ముఖ్యమంత్రి అయ్యాక కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటిలో కల్యాణకాంతులు నింపుతున్నరాన్నారు. ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ గారు చేస్తున్న అభివృద్ధుని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రతిపక్షాలకు ప్రజలకు మంచిచేసే ఉద్దేశం ఉంటే తాము చేస్తున్న అభివృద్ధికి సూచనలు, సహాయ సహకారాలు చేయాలన్నారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో గ్రామాలలో తిరిగే బిజెపి నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. మరిన్ని సంక్షేమ పథకాలు రావాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మేళ్లచెరువు మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



**ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రవీందర్ నాయక్**

**ప్రధాన కార్యదర్శి గా గొట్టె వెంకట్**

హుజూర్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 19

**మేళ్లచెరువు:**

మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్ నాయక్(అక్షితజాతీయ దినపత్రిక) ,ప్రధాన కార్యదర్శి గా గొట్టె వెంకట్ (నిఘా),

గౌరవ అధ్యక్షుడిగా రొంపిచర్ల చక్రవర్తి,

ఉపాధ్యక్షులుగా మోహన్ (కిరణాలు), చింతారెడ్డి గోపిరెడ్డి,కార్యదర్శులుగా బత్తుల వీరస్వామి (విజన్ ఆంధ్ర),కోశాధికారి గా కొప్పురావూరి శంకర్ (జనం సాక్షి),కార్యవర్గ సభ్యులు గా షేక్ సైదా (గిరిజన సంస్కృతి),దామెర్ల ఆంజనేయులు(ప్రదయం),

ఎస్. నగేష్ (శనార్తి తెలంగాణ), బి. భార్గవ్ (సూర్య ప్రభంజనం),యేలేటి ఆంజనేయులు(%దీ%6న్యూస్),గోపిరాజ్ (తెలంగాణ ఎక్స్ ప్రెస్),శ్రీను క్రైమ్ కౌంటర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కమిటీ బలోపేతానికి సంఘటితంగా పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు.

## కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 19.**

కోరుట్ల పట్టణంలో జరిగిన కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ వారు కోరుట్ల పట్టణంలో గ్రౌండ్ ఏర్పాటు చేయాలని కోరారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధికారులతో మాట్లాడి అన్ని విధాలుగా గ్రౌండ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

అదేవిధంగా కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ వారికి హైదరాబాద్.క్రికెట్ అసోసియేషన్, క్రీడా శాఖ ఆధ్వర్యంలో అన్ని విధాల సహాయ సహకారాలను అందించే విధంగా కృషి చేస్తానన్నారు. కోరుట్లలోని క్రికెట్ ఆటగాళ్లు మరింతగా బాగా ఆడి కోరుట్ల పేరును, తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, కమిషనర్ అయాజ్, కేసీఏ గౌరవ అధ్యక్షులు మక్కెర శేఖర్, బోయిని సత్యం, ఎండి. భారీ, ఎండి. సనావోద్దీన్, నీలి శ్రీనివాస్, బలరాజ్, ఎండి. షబ్బీర్, ఎం. ఏ మోయిజ్, అబ్బుబకార్, అస్లాం, ఆర్షద్, మోసిన్, శ్రీను, శ్రీకాంత్, సూర్య లతో పాటు కౌన్సిలర్లు, పలు క్రికెట్ టీం కెప్టెన్ లు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు తదితరులు

పాల్గొన్నారు.నూతన కమిటీ కేసీఏ అధ్యక్షులుగా ఎండి. మోయిజ్, ఉపాధ్యక్షులుగా ఎం.ఏ హమీద్, ప్రధానకార్యదర్శిగా పుప్పాల నగరాజ్, దేశముక్ జీవన్, కోశాధికారిగా కృష్ణ, సహాయకార్యదర్శిగా మిలన్ దాస్ లు ప్రమాణస్వీకారం చేశారు.

## ఎంగేజ్మెంట్లో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి పిఎసిఎస్సి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా

నగర్ ప్రతినిధి

బీబీనగర్ మండల్ హయత్ నగర్ లో ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో ఓలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు టంటం జాంగిర్ గారి తనయుడు

బీబీనగర్ ఎంపీటీసీ-3 టంటం భార్గవ్ ఎంగేజ్మెంట్ హాజరైన మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి పిఎసిఎస్సి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులు ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్.కొలను దేవేందర్ రెడ్డి. కడెం చంద్రశేఖర్. జిట్ట అమరేందర్ రెడ్డి. బద్ధం శేఖర్ రెడ్డి. ముగ్గంపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# 24న పౌరహక్కుల సంఘం యాభై ఏండ్ల పండుగ.

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 19.**

ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ప్రస్థానంలో 49 ఏండ్లు పూర్తి చేసుకొన్న పౌరహక్కుల సంఘం 50 ఏండ్ల వసంత ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఈ నెల 24 న గుంటూరులో ప్రారంభ సభను జరుపుకుంటునట్లు ఆ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పొగుల రాజేశం అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ప్రజలే చరిత్ర నిర్మాతలని పౌరుల హక్కుల పరిరక్షనే లక్ష్యంగా గత 49 ఏండ్లుగా పౌరహక్కుల సంఘం పనిచేస్తోందన్నారు. 50వ ఏట అడుగుపెడుతున్న సందర్భంలో పౌరహక్కుల సంఘం ప్రాధాన్యతను రెండు రాష్ట్రాల ప్రజలకు తెలిపేందుకు ఈనెల 24 న గుంటూరులో 50 వసంతాల ప్రారంభ సభను నిర్వహిస్తున్నట్లు రాజేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పౌరహక్కుల సభ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలని రాజేశం కోరారు. ఆయన వెంట ఆ సంఘ సభ్యులు కడ రాజన్న ఉన్నారు.



# సీఎమ్ గిరివికాస్ భూగర్భ జలాల సర్వే ప్రారంభం

**సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు :: సర్పంచుల ఫోరం అధ్యక్ష శ్రీను నాయక్**

**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ :::**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరివికాస్ పథకంలో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆదేశానుసారం దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ లో సర్పంచ్,సర్పంచ్ ల ఫోరమ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో తండాలో లబ్ధిదారులు రైతులు నేనావత్ జాను, ముడావత్ బాలు,రాజు వ్యవసాయ పొలంలో భూగర్భ జల సర్వే (బోర్ పాయింట్) ను సోమవారం నాడు ప్రారంభించారు.. ఈ సందర్భంగాసర్పంచ్ ల ఫోరమ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ

సీఎం గిరి వికాస్ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఉచితంగా బోర్ పాయింట్ ను చూసి బోరును వేసి ఉచితంగా మోటారు కరెంట్ తదితర సామగ్రి ఉచితంగా ఇవ్వనున్నారని వారు తెలిపారు..ఈకార్యక్రమన్ని మొట్ట మొదట మర్రి చెట్టు తండా గ్రామం లో నిర్వహించిన సీఎం కేసిఆర్, రవీంద్ర కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో డి అర్ డి ఏ జియాలజిస్ట్ వి.నాగరాజు, ఈసీ చంద్రయ్య, టిఏ పద్మ, సెక్రటరీ కీర్తి రైతులు జాను, హనుమంతు,బాలు రాజు తదితరులు పాల్గొన్నారు....

# “బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక”

**గులాబీ జెండాయే అందరికి అండ**
**-అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరికలు**
**-నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభివృద్ధికి ఆగని వలసలు:::**
**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ :::**

**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ ::::**

గులాబీ జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లెపల్లి మండలం దేశ్ ముఖ్ కుంట గ్రామానికి చెందిన 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆహ్వానించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేవరకొండ నియోజకవర్గం తోపాటు రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం శ్రీ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిరాస పార్టీలో చేరడం జరిగిందని ఆయన అన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీ నే అని అన్నారు.అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ నాయకత్వంలో అందరూ పని చెయ్యాలని పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని ఆయన కోరారు.టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు.



గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ,

నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,శిరందాసు కృష్ణయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,వాడిత్య దేవేందర్,బోడ్డుపల్లి కృష్ణ,బచ్చనబోయిన ఇద్దయ్య,రామకృష్ణ, పోషమోని శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఉత్తమ సేవ జాతీయ అవార్డు

**జాతీయ అవార్డుని అందుకున్న అధ్యక్షుడు ఏన్.వి.టి :::**

**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ ::::**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయస్థాయి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, బహుజన సాహిత్య అకాడమీ వాళ్లు గుర్తించి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేసిన సేవలు క్రీడాకారులకు, కళాకారులకు,కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేశారని సంస్థ వారు తెలియజేసారు..జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ,18 రాష్ట్రాల్లో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల సమీక్షంలో అవార్డు అందజేశారు..ఇలాంటి అసోసియేషన్లు రాబోవు రోజులలో ఉరకలు వేస్తూ పని చేయాలని అటువంటి వారిని ప్రోత్సహించడమే మా యొక్క ఆశయమని ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలియజేస్తూ,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి ని సభ్యులని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్వీటి మాట్లాడుతూ ఈ యొక్క అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని గర్వించదగ్గ విషయమని, ఈ అవార్డుతో తమకెంతో బాధ్యత మరింత పెరిగిందని,ఈ అవార్డు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరి సమిష్టి కృషితో వచ్చిందని,ఈ అవార్డు సభ్యులందరికీ చెందుతుందని, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేసే సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సభ్యులకు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు..ముందు ముందు ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడతామని



క్రీడాకారులకు కళాకారులకు సమాజ సేవలో ఎప్పుడు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ముందు ఉంటుందని వారు తెలిపారు.. మా సేవలను గుర్తించి మా అసోసియన్ కు ఈ యొక్క అవార్డుకు సెలెక్ట్ చేసి మమ్మల్ని ప్రోత్సహించిన బహుజన సాహిత్య అకాడమీ కి మా యొక్క దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ అవార్డు కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ డాన్స్ మాస్టర్ రాక్ స్టార్ రమేష్,పాల్గొన్నారు.వివిధ రాష్ట్రాల వారు అవార్డ్స్ తీసుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు..

### గిరిజన సంక్షేమ హాస్టల్స్ ఆశ్రమ

# పాఠశాలలో లో పని చేస్తున్న అర్హులైన రోజు వారి వర్కర్స్ ను క్రమబద్ధీకరించాలి

**యూ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు**

**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలలో పని చేస్తున్న అర్హులైన రోజు వారి వర్కర్స్ ను అందరిని క్రమబద్ధీకరించాలని యూ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద జరుగుతున్న రోజువారీ వర్కర్ల 36వ రోజు దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు...అనంతరం ఆయన మాట్లాడుతూ రోజూ వారి వర్కర్లను రెగ్యులరైజేషన్స్ కు అర్హులు కాని వారందరినీ టైమ్ స్కేల్ 30% కలుపుతూ అన్ని జిల్లాలలో ఉన్న డైలీవేజ్ వర్కర్లకు సమానంగా ప్రతి నెల వీ వ 5 తేదీ లోగా చెల్లించాలి ఔట్ సోర్సింగ్ విధానాన్ని వాళ్లకు వర్తింపచేయకూడదు అన్నారు.ఆరోగ్య భీమా కల్పిస్తూ, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని కోరారు..సమన పనికి సమాన వేతనం సకాలంలో ఇవ్వాలి గత సంవత్సరం అనగా 2020 లో లాక్ డౌన్ సమయంలో రావలసిన 18 నెలల వేతనాలను తక్షణమే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు ప్రస్తుత సంవత్సరం మే - 2022 నుండి అక్టోబర్ 2022 వరకు గల 6 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు ..

మరణంచిన వారి కుటుంబాలకు, కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇవ్వాలి. చనిపోయిన వారి కుటుంబానికి అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం ఇవ్వాలి.

సెలవులతో కూడిన 12 నెలల వేతనాలు

స్త్రీలకూ ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ అధ్యక్షులు భూతం మణికుమార్ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రామకృష్ణ,రోజు వారి వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామావత్ నరసింహ నాయక్ వర్కర్ లు సవారి కృష్ణయ్య రాములు రేణమ్మ కమిలి తదితరులు పాల్గొన్నారు...



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**చౌటుప్పల్ వార్త మిర్రర్:**

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అరబిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. నేడు అరబిందో జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ కళాశాల ప్రిన్సిపాల్ చిలువేరు దుర్గయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని, ఆ లక్ష్యాలను చేరుకొని ఉన్నత శిఖరాలను అందుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచిపేరు తీసుకోలురావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమోంటోలను అందించారు. విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్, ప్రిన్సిపాల్ చిలువేరు దుర్గయ్య, నలంద డిగ్రీ ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, కళాశాల డైరెక్టర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు రాములు, శీనప్ప, లింగయ్య, అంజయ్య, నాగలక్ష్మి, లక్ష్మయ్య, మహేష్, మాధవి, రాజ్ కుమార్, కల్యాణి, రవి, తేజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ విద్యార్థి జేఏసీ అధ్యక్షులుగా సురకారపు సత్యం గౌడ్ నియామకం



**దేవరకొండ డిసెంబర్ 19 వార్త మిర్రర్ ::::**

బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశాల మేరకు,

బీసీ పొలిటికల్ విద్యార్థి జేఏసీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా సురకారపు సత్యం గౌడ్ నియామకం అయ్యారు. దేవరకొండ. బీసీ సంఘం కార్యాలయంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారంనాడు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ బీసీ పొలిటికల్. విద్యార్థి. జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్. విద్యార్థి జేఏసీ నాయకులు తోటపల్లి మల్లేష్ కలగోని.రమేష్ గౌడ్. మహేష్ యాదవ్. కోటేష్.పవన్. అంజి.నాగార్జున గిరి.తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి జక్కలి ఐలయ్య యాదవ్



**చౌటుప్పల్ వార్త మిర్రర్:**

**ఈనెల 21న ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం సభకు హైదరాబాద్ నుంచి వెళ్తున్న పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు చౌటుప్పల్ పట్టణంలో ఘన స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. నేటికీ నాడు చంద్రబాబు చేసిన అభివృద్ధి .సృష్టించిన సంపదలతోనే ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం రాజ్యం వేలుతుందని చెప్పారు. సృష్టించిన సంపదను కొల్లగొట్టడం తప్ప కొత్తగా రాష్ట్ర ప్రగతికి పాటలు వేసింది శూన్యమన్నారు. తెలంగాణ ప్రజలకు ఆకాంక్ష లను అణిచివేసి సొంత ప్రయోజనాల కోసం ఆరాటపడుతున్న కేసీఆర్ కుటుంబానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబు బరితపిస్తే నేడు కేసీఆర్ కుటుంబ భవిష్యత్తు కోసం ఆరాటపడుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హయంలో ఎన్టీఆర్ చంద్రబాబు ల పరిపాలన రాజకీయాలు హుందాగా ఉండేవని నేడు కలుషితం చేశారని అందుకే ప్రజలు సుపరిపాలన అందించిన తెలుగుదేశం పార్టీని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణం చేస్తూ 2023 ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండీ హన్ను బాయ్, పట్టణాధ్యక్షుడు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు సిలువేరు నరసింహ, తడక కోటేశ్వర్ ఎండీ వహీద్,చిరగొని బిక్షపతి యాదవ్, నల్ల పర్వతాలు, ముత్యాల పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు**

# ఒక్క గూండానైనా అరెస్టు చేశారా?



**అమరావతి,** మాచర్లలో కనీవినీ ఎరుగని స్థాయిలో జరిగిన విధ్వంసకాండలో తెర వెనుక పోలీసు అధికారుల పాత్ర ఉందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. అందుకే ఈ ఘటనపై ఏ చర్యలు తీసుకోకుండా ఆ శాఖ చేతులు కట్టుకుని వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. సోమవారం ఆయన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. 'ఇంటెలిజెన్స్ డీజీ, గుంటూరు డీఐజీ, పల్నాడు ఎస్పీ ప్రణాళిక, మద్దతు, సంపూర్ణ సహకారంతోనే మాచర్లలో టీడీపీ నేతలు, వారి ఇళ్లు, వాహనాలపై దాడులు జరిగాయి. తెర వెనుక తమ పెద్దలు ఉన్నారు కాబట్టే పోలీసు శాఖ మాచర్లలో విధ్వంసం సృష్టించిన వైసీపీ గూండాలపై ఏ చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేస్తోంది' అని విరుచుకుపడ్డారు. మాచర్ల ఘటనల్లో వైసీపీ పాత్రను తగ్గించి చూపడానికి.. ఆ పార్టీ నాయకులను కాపాడేందుకు నానా తంటాలు పడుతున్నారని, ప్రజలు నవ్విపోతారన్న జ్ఞానం కూడా లేకుండా పిచ్చి పిచ్చి కారణాలు చూపిస్తున్నారని అన్నారు. 'మాచర్లలో నిర్వహించే కార్యక్రమం విషయంలో టీడీపీ నేతలు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఎస్పీ చెబుతున్నారు. నిజంగా సమాచారం లేకపోతే ఆ కార్యక్రమం జరిగే చోటే అదే రోజు ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఎలా నిర్వహించారు? మాచర్ల ఫ్యాక్షన్ ప్రాంతమంటూ ఇప్పుడు ఉపన్యాసాలు చెబుతున్న పోలీసు అధికారులు టీడీపీ కార్యక్రమం ఉన్న సమయంలో తగిన భద్రత ఎందుకు కల్పించలేకపోయారు? కేవలం ఒక పార్టీవారే మాచర్లలో విధ్వంసకాండ సృష్టిస్తే దానిని కప్పిపుచ్చి ఫ్యాక్షన్ గొడవలని ఎలా మాట్లాడతారు? వైసీపీ కార్యకర్తల దాడుల గురించి స్థానిక డీఎస్పీకి టీడీపీ నేత బ్రహ్మారెడ్డి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఫిర్యాదుదారుడైన టీడీపీ నేతను బలవంతంగా మాచర్ల నుంచి బయటకు పంపారు. వైసీపీ ఎమ్మెల్యే సోదరుడు వెంకట్రామిరెడ్డి, మరో నేత తురక కిషోర్ 300 మందిని వెంటేసుకొని టీడీపీ కార్యకర్తలను చావగొట్టడంతోపాటు ఇళ్లపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. పది వాహనాలు తగలబెట్టారు. ఈ దాడులను చూపించకుండా వాటి నుంచి కాపాడుకోవడానికి టీడీపీ కార్యకర్తలు చేసిన ప్రయత్నాన్ని మాత్రం డీఐజీ మీడియా సమావేశంలో వీడియోలు వేసి చూపించారు. ఎందుకీ వివక్ష? ఘటన జరిగి రెండు రోజులు కావొస్తున్నా రాళ్ల దాడిలో ఎవరు పాల్గొన్నారో డీఐజీ సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇప్పటివరకూ ఒక్క గూండాను కూడా అరెస్టు చేయలేకపోయారు. పోలీసులు తామే బ్రహ్మారెడ్డిని బయటకు పంపేసి.. మళ్లీ ఆయనే హింసను ప్రేరేపించారని కేసు ఎలా పెడతారు? మూడు గంటలపాటు వైసీపీ గుంపులు బీభత్సం సృష్టిస్తే ఎందుకు అదుపు చేయలేకపోయారు? మాచర్లలో సెక్షన్ 30 అమల్లో ఉంటే వైసీపీ గూండాలు మారణాయుధాలతో పెద్ద ఎత్తున తరలిరావడానికి పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారు? టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసులు పెట్టిన పోలీసులు.. వైసీపీవారిపై అవే కేసులు ఎందుకు పెట్టలేదు? బాధితుల పరామర్శకు టీడీపీ వారు వెళ్లకుండా అడ్డుకుని.. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల పట్టణంలో తిరగడానికి ఎలా అనుమతించారు? ఇదేనా మీ శాఖ పనితీరు' అని ఆక్షేపించారు.

**జగన్ రెడ్డికి పోలీసులు మరీ ఇంత ఊడిగమా?**

జగన్‌కు పోలీస్‌శాఖ మరీ ఇంత ఊడిగం చేయడం ఏమిటని జనం ముక్కున వేలేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ ధ్వజమెత్తింది. వైసీపీ చేసిన దాడులను ఫ్యాక్షన్‌పై నెట్టి ఆ పార్టీని కాపాడాలని ఎస్పీ ప్రయత్నిస్తున్నారని నక్కా ఆనందబాబు విమర్శించారు. ఎస్పీనుంచి ఎస్సై వరకూ ఒక సామాజిక వర్గం వారిని పెట్టుకొని వారి అండతో మాచర్లలో వైసీపీ నేతలు పెట్రేగిపోతున్నారని కొల్లు రవీంద్ర ఆగ్రహించారు.

**లోక్‌సభలో టీడీపీ వాయుదా తీర్మానం**

**న్యూఢిల్లీ,** ఏపీలో రాజ్యాంగ యంత్రాంగం కుప్పకూలిందని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ అంశంపై సోమవారం ఆయన లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. మాచర్లలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నేతలు హింసకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ఇంత జరిగినా పోలీసులు వారిని అడ్డుకోలేదన్నారు. కేంద్రానికి దీనిపై నివేదిక పంపేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు పంపించాలని కోరారు. కాగా, తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు.

**నెలాఖరులో చంద్రబాబు నెల్లూరు పర్యటన**

**21న ఖమ్మంలో సభ... 22 నుంచి ఉత్తరాంధ్ర టూర్**

**అమరావతి** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ నెలాఖరులో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాల్లో పర్యటిస్తున్న ఆయన అందులో భాగంగా ఈ జిల్లాకు వెళ్తున్నారు. ఖరారైన కార్యక్రమం ప్రకారం ఈ నెల 28న కందుకూరు, 29న కావలి, 30న కోవూరు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ వారంలో ఆయన ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 21న తెలంగాణలోని ఖమ్మంలో ఆయన సభ జరగనుంది. ఆ రోజు రాత్రి ఆయన అక్కడ నుంచి అమరావతి వస్తారు. 22న ఇక్కడ నుంచి బయలుదేరి విజయనగరం వెళ్తారు. మూడు రోజులపాటు అక్కడ పర్యటిస్తారు.

**మాచర్ల మారణహోమంపై చేంజ్.ఆర్గ్‌లో పిటిషన్**

సమస్యలను ఎలుగెత్తి చాటడానికి ఒక వేదికగా ప్రపంచవ్యాప్తంగా వినియోగిస్తున్న చేంజ్.ఆర్గ్‌లో మాచర్ల మారణహోమంపై ఒక పిటిషన్ దాఖలైంది. గుంటుపల్లి ప్రదీప్ అనే వ్యక్తి మాచర్లలో వైసీపీ కార్యకర్తలు సాగించిన విధ్వంస కాండపై సోమవారం ఒక పిటిషన్ దాఖలు చేశారు. "మాచర్లలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ యంత్రాంగం విఫలమైంది. టీడీపీ నాయకులు, వారి కుటుంబాలు, ఇళ్లపై జరిగిన క్రూరమైన దాడులకు అధికార పార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎలా దుర్వినియోగపరుస్తోందో అందరికీ తెలిసేలా చేద్దాం. అందరం సంతకం చేసి మన వాణిని వినిపిద్దాం" అని తన పిటిషన్‌లో అభ్యర్థించారు. మాచర్లలో క్రూరమైన హింసాకాండ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ప్రేరేపిత హింస అన్న శీర్షికతో ఈ పిటిషన్ దాఖలైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రాను ఉద్దేశించి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

# మోదీకి ప్రత్యామ్నాయం సాధ్యమా?



జాతీయ స్థాయిలో అత్యంత బలోపేతమైన భారతీయ జనతా పార్టీని ఢీకొనాలంటే ఒక ప్రాంతీయ పార్టీ తన పేరును భారత రాష్ట్ర సమితి అని మారిస్తే సరిపోతుందా? ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్థాయికి కేసీఆర్ చేరుకోగలరా? భారతీయ జనతా పార్టీ, జనసంఘ్ కాలం నుంచీ ప్రజా క్షేత్రంలో అనేక ఆటుపోట్లను తట్టుకుని నిలబడ్డ తర్వాత ఇవాళ ఈ స్థాయికి వచ్చింది. ప్రచారక్ స్థాయి నుంచీ పనిచేస్తూ, అనేక రాష్ట్రాల్లో పార్టీకోసం పనిచేసి, ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు నిలదొక్కుకున్న తర్వాతే ప్రధానమంత్రి పదవి నరేంద్ర మోదీని వరించింది. గుజరాత్లో ఇరవై ఏడేళ్లుగా బీజేపీ అధికారంలో ఉన్నదంటే అది ఆ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని ఎంత చూరగొన్నదో అర్థం చేసుకోవాలి. ఇప్పటికీ ప్రధాని మోదీని చూసేందుకు లక్షలాది ప్రజలు వీధుల్లోకి వస్తారని గుజరాత్లో ఇటీవల జరిగిన ఎన్నికలు నిరూపించాయి. ఇవాళ ఇంటా, బయటా మోదీకి తిరుగులేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ఏనాడూ ప్రజల వ్యతిరేకతను ఎదుర్కోలేదు. కేసీఆర్ రెండవ టర్మ్‌లోనే అడుగడుగునా ప్రజలనుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాలలోని పార్టీల నేతలతో ఆయన స్నేహసంబంధాలు పెట్టుకోవడానికి ప్రధాన కారణం అక్కడ అక్రమ వ్యాపారాలు చేయాలనుకోవడమే తప్ప మరేమీ కాదు. ఢిల్లీలో కేజ్రీవాల్, కర్ణాటకలో కుమారస్వామి, ఉత్తరప్రదేశ్లో అఖిలేశ్ యాదవ్లకు ముందుగా నిధులు పంపించి తర్వాత వ్యాపారాల్లో అక్రమ వాటా గడించాలన్నదే కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల వ్యూహమని అనుమానాలు వస్తున్నాయి. ఇంతకీ కేసీఆర్ భారత రాష్ట్ర సమితిని ఎవరైనా పట్టించుకుంటున్నారా అన్న ప్రశ్న వేసుకుంటే ఇంతవరకూ ఏ ఒక్క పార్టీ ఆయనకు మద్దతునిచ్చినట్లు కనపడడం లేదు. జాతీయస్థాయిలో ఒక పార్టీ ఏర్పడితే దేశంలో అనేక పార్టీలు దానితో చేతులు కలిపే విధంగా ఉండాలి. గతంలో కాంగ్రెస్ను ఢీకొనేందుకు జనతా పార్టీ ఆవిర్భవించినప్పుడు భారతీయ జనసంఘ్, భారతీయ లోక దళ్, సోషలిస్టు పార్టీ, కాంగ్రెస్ (ఓ) సహా అనేక పార్టీలు విలీనమై ఒకే పార్టీగా అవతరించాయి. బిఆర్ఎస్లో కనీసం అఖిలేశ్ కానీ, కుమారస్వామి కానీ తమ పార్టీలను విలీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నారా? పోనీ కేసీఆర్ గతంలో సందర్శించిన మిత్రులు అరవింద్ కేజ్రీవాల్, నితీశ్ తదితరులైనా తమ పార్టీలను బిఆర్ఎస్లో కలుపుతారా? కేసీఆర్ అక్రమ సంపాదనలో వాటా కోసం ఆయన వద్దకు రావడం తప్ప వారికి మరేమి ఆసక్తి ఉంటుంది? ఢిల్లీలో భారతీయ రాష్ట్ర సమితి కార్యాలయం ప్రారంభించినప్పుడు అఖిలేశ్ , కుమారస్వామి తప్ప ఎవరూ రాలేదని, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా పట్టించుకోలేదని కొన్ని పత్రికలు రాశాయి. మరి బిఆర్ఎస్ భవిష్యత్ ఏమిటి? కనీసం తెలంగాణలోనైనా ఆ పార్టీ మనుగడ సాధించగలదా? తెలంగాణలో సైతం బిఆర్ఎస్ గడ్డుకాలం ఎదుర్కొంటోందని హుజారాబాద్, దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికలు నిరూపించాయి. వేల కోట్ల మేరకు ప్రతి ఎన్నికల్లో ఖర్చు పెట్టాల్సిన దుస్థితిలో ఉన్న కేసీఆర్కు ప్రజల మద్దతు హరించుకుపోతోంది. కుమ్ములాటల్లో సతమతమవుతున్న కాంగ్రెస్ క్షీణ దశకు చేరుకుంది. ఈ రీత్యా వచ్చే ఏడాది ఎన్నికల నాటికి బీజేపీ ధాటికి తట్టుకోవడం కష్టమని గ్రహించిన కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలనుంచి పలాయనం చిత్తగించేందుకే బిఆర్ఎస్ పార్టీని స్థాపించినట్లు అర్థమవుతోంది. ఒకరో ఇద్దరు ఎంపీలతో ఢిల్లీలో కాలక్షేపం చేస్తూ తన రాజకీయ చరమ జీవితం గడిపేందుకు కేసీఆర్ సన్నద్ధమవుతున్నారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక ఎందరో నేతలు ఆయనకు ప్రత్యామ్నాయం నిర్మించేందుకు తీవ్ర యత్నాలు చేశారు. రాహుల్ గాంధీ, చంద్రబాబు నాయుడు, మమతా బెనర్జీ, ములాయంసింగ్ యాదవ్, మాయావతి, శరద్ పవార్ చేసిన యత్నాలన్నీ బెడిసికొట్టాయి. దీనితో వారికి వాస్తవ పరిస్థితులేమిటో, తమసత్తా ఏమిటో తెలిసివచ్చింది. వరుస పరాజయాల తర్వాత రాహుల్ గాంధీ తన ఉనికిని కాపాడుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో వివిధ రాష్ట్రాల్లో వీధుల్లో తిరుగుతున్నారు. దీనివల్ల పెద్దగా ప్రయోజనం లేదని, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఊపు రాలేదని ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. భారత జోడో యాత్ర కాంగ్రెస్కు ఎంత ప్రయోజనం చేకూరుస్తుందో, భారత రాష్ట్ర సమితి కేసీఆర్కు అంత ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పవచ్చు. దేశంలో ఉన్న ప్రతిపక్ష నాయకుల్లో మరో సీనియర్ నేత నితీశ్ కుమార్ కూడా రాష్ట్రంలో బీజేపీ ధాటికి తట్టుకోలేక ఢిల్లీకి రావాలనుకుంటున్నారు. వచ్చే బిహార్ ఎన్నికలు ఆర్జెడి నేత తేజస్వియాదవ్ ఆధ్వర్యంలో జరుగుతాయని, తాను జాతీయ రాజకీయాల్లో ప్రవేశిస్తానని నితీశ్ ఇటీవల ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలను ఒకే తాటిపైకి తెచ్చేందుకు తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. నితీశ్కు ప్రధాని కావాలన్న ఆకాంక్ష ఉన్నదని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఢిల్లీలో మోదీకి ప్రత్యామ్నాయం నిర్మించడం అంత సులభం కాదని నితీశ్కు తెలియనిది కాదు. బిహార్లో తన కాళ్ల క్రింద నేల కదిలిపోతున్నదని ఆయనకు స్పష్టంగా అర్థమవుతోంది. ఇటీవల ముజఫర్పూర్లోని కుర్హానీ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ గెలుపుతో పరిస్థితి ఏమిటో నితీశ్కు అర్థమయింది. ఈ నియోజకవర్గంలో నితీశ్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ మొత్తం కలిసి పోటీ చేసినా బీజేపీ చేతుల్లో పరాజయాన్ని తప్పించుకోలేకపోయింది. గత ఆగస్టులో జరిగిన గోపాల్ గంజ్ ఉప ఎన్నికలో కూడా మహాఘట్ బంధన్ అభ్యర్థిని బీజేపీ ఓడించింది. ఈ రెండు నియోజకవర్గాల్లో జెడి(యు), ఆర్జెడి, కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఏడు పార్టీలు మహాఘట్ బంధన్గా ఏర్పడినా ఫలితం లేకపోయింది. నిజానికి ఈ ఏడు పార్టీలు తమ సామాజిక పునాదిని నమ్ముకొని బరిలోకి దిగాయి. బీజేపీకి ఉన్న ప్రజాబలం ఆ సామాజిక పునాదిని పటాపంచలు చేసిందని, సకల సామాజిక వర్గాల్లో బీజేపీ విస్తరించిందని ఉప ఎన్నికల ఫలితాలు తేల్చాయి. పాతకాలపు కుల, మత సమీకరణలు బీజేపీని ఎదుర్కొనేందుకు సరిపోవని, నిత్యం ప్రజల మధ్య ఉండే నేతనే ప్రజలు ఎన్నుకుంటారని తాజాగా జరిగిన కుర్హానీ ఉప ఎన్నిక నిరూపించింది. ఈ నియోజకవర్గంలో బీజేపీ మొదటిసారి విజయం సాధించింది. అంటే ప్రజలు జనతాదళ్ (యు), ఆర్జెడిలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారన్న విషయం అర్థమవుతోంది. ఆ రెండు పార్టీల ఓటు బ్యాంకు క్రమంగా బీజేపీ వైపు మళ్లుతున్నాయిని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. తెలంగాణలో కూడా ఇదే పరిణామం స్పష్టంగా కనపడుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా బీజేపీకి తరలిపోతోంది. ఈ విషయం తెలిసే కేసిఆర్ ఢిల్లీలో విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారు. ఇంట గెలవకుండా రచ్చ గెలువలేమన్న విషయం ఆయనకు స్పష్టం అవుతోంది.

**వై. సత్యకుమార్**

## నేడు కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ



**హైదరాబాద్, :** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ హైదరా ఓబాద్ రానున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించనున్న పెట్టుబడుల సమావేశంలో పాల్గొనేందుకు ఆయన వస్తున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఆయన ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో భేటీ అవుతారు. ఇద్దరు కలిసి భోజనం చేయనున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో మాన్‌తో జాతీయ రాజకీయాలపై చర్చలు జరపనున్నారు. పంజాబ్ రాజకీయాలతో పాటు జాతీయ స్థాయి రాజకీయాలపై మాన్ కేసీఆంతో చర్చించనున్నారు. పంజాబ్‌లో కాంగ్రెసను మట్టి కరిపించి అధికారాన్ని కైవసం చేసుకున్న ఆప్.. ఇటీవల జరిగిన ఢిల్లీ మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీపై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆప్ నేత, పంజాబ్ సీఎం మాన్‌బీ బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీ ఎం కేసీఆర్‌ల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ఈ నెల 24న పంజాబ్ శాసనసభ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ హైదరాబాద్ రానున్నారు.

## అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి



**సూర్యాపేట(కలెక్టరేట్),** : అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని మంత్రి గుంటకండ్ల జగదీషరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కుమ్మరి శాలివాహన వృత్తిదారులకు ఆధునిక యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కులవృత్తిదారులను అభివృద్ధి చేసేందుకు వారికి ఆధునిక యంత్రాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అందులో భాగంగా 320మంది కుమ్మరులకు శిక్షణ ఇచ్చామన్నారు. జిల్లాలోని ఎనిమిది మంది వృత్తిదారులకు 80శాతం సబ్సిడీతో ఆధునిక యంత్రాలు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడంలేదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహనరావు, మునిసిపల్ ఛైర్‌పర్సన పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన నిమ్మల శ్రీనివాసగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన ఉప్పల లలితాఆనంద్, మునిసిపల్ వైస్‌చైర్మన పుట్టా కిశోర్‌కుమార్, బీసీ సంక్షేమాధికారి అనసూర్య, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, నాయకులు జీవనరెడ్డి, సవరాల సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, చింతలపాటి భరతమహాజన, రేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

: 507001. Cell: 7095006868, EMAIL ID : ntelanganatv@gmail.com - Editor: Sai Manohar Mandadapu